కెరటం న్యూస్
( సామాన్యుడి ఆయుధం )
బుధవారం 27, డిసెంబర్ 2023 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ



# మంత్రి తుమ్మలకు టీజీఓస్ అభినందనలు

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

**నూతనముగా ఎన్నికైన ఖమ్మం** జిల్లా తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం(టీజీఓస్) అధ్యక్షులు కస్తాల సత్యనారాయణ ప్రధాన కార్యదర్శి మోదుగు వేలాద్రి ఆధ్వర్యంలో మంగళవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ చేనేత సహకార మార్కెటింగ్ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వర రావును మర్యాదపూర్వకంగా కలిసి వారికి అభినందనలు శుభాకాంక్షల తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్లు రమేష్ వాసిరెడ్డి శ్రీనివాసరావు కార్యవర్గ సభ్యులు షేక్.నయీమ్ పాషా వల్లోజు శ్రీనివాసరావు సంజీవ్ రెడ్డి కనపర్తి వెంకటేశ్వర్లు ఎన్వి కృష్ణారావు బి.బాలాజీ పి.డి.వెంకన్న పి.నవీన్ బాబు జింకా వెంకన్న షేక్ సాదిక్ అలీ డాక్టర్ శ్రీనివాసరావు పి.శ్రీనివాస్‌రావు సుధారాణి లావణ్య. జి శంకర్ సతీష్ రెడ్డి పాల్గొన్నారు.

# భాగం సేవా ఫౌండేషన్ వితరణ

- క్రిస్మస్ సందర్భంగా చర్చికి రూ.15వేల విలువ గల యాంప్లి ఫయర్ వితరణ
- నానాటికీ విస్తరిస్తున్న భాగం ఫౌండేషన్ సేవలు



బోనకల్, కెరటం న్యూస్

మానవసేవయే మాధవసేవ అంటూ ఎదుటి వారికి సాయం చేయడంలో ఉన్న సంతృప్తి మరెందులోనూ లేదని రుజువు చేస్తూ సమాజానికి సరికొత్త సంకేతం చూపిస్తూ సేవ లో సాటిగా ఎదుటివారికి అండగా నిలవడంతో మానవత్వం మిగతా 2లో..

# బావ బావమరదుల స్వేదంతో కాదు

# ప్రజల చెమటతో సృష్టించిన ఆదాయం అది

- 7లక్షల కోట్ల అప్పులు చేసి ఆస్తులు సృష్టించామని గొప్పలు చెప్పడం సిగ్గుచేటు
- అప్పులు తీర్చాలంటే తెలంగాణ ప్రజలు చెమట చిందించాల్సిందే కదా!
- విభజన హామీలు, బకాయిల విడుదలపై మోడీని కలుస్తున్నాం
- బేగంపేట ఎయిర్ పోర్ట్ వద్ద కలిసిన మీడియాతో మాట్లాడిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క..



హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్

**ప్రభుత్వ శ్వేత పత్రానికి** కౌంటర్ పేరిట బీఆర్ఎస్ స్వేద పత్రం రిలీజ్ చేయడంపై తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఘాటు విమర్శలు చేశారు. బావ, బావ మరది చెమట కక్కి సంపాదిం చారా? అని కేటీఆర్, హరీష్‌రావులను ఉద్దేశించి వ్యాఖ్యానిం చారు. మంగళ వారం ఢిల్లీ పర్యటన ముందుకు ఆయన బేగంపేట ఎయిర్ పోర్ట్‌లో మీడియాతో మాట్లాడారు. ”ఏదో సాధించినట్లు బీఆర్ ఎస్ స్వేద పత్రం అంటూ రిలీజ్ చేశారు. ఆ బావ, బావ మరిది వాళ్లేదో కష్టపడి చెమట చిందించి సంపాదించినట్లు మిగతా 2లో..

# బావ బావమరదుల స్వేదంతో కాదు ప్రజల చెమటతో సృష్టించిన ఆదాయం అది

(మొదటిపేజీ తరువాయి..)

చెబుతున్నారు. తెలంగాణ ప్రజల చెమటతో వచ్చిన ఆదాయం అది. వాళ్లు చేసిన అప్పుల్ని తీర్చాలంటే ఇప్పుడు తెలంగాణ ప్రజలు స్వేదం చిందించాల్సిందే కదా! ఇందులో వాళ్ళు చేసిన గొప్పతనం ఏముందని భట్టి వ్యాఖ్యానించారు. దశాబ్ద కాలంగా పరిపాలన చేసిన బిఆర్ఎస్ అడ్డగోలుగా అప్పులు చేసి, ఆస్తులు సృష్టించామని గొప్పగా సమర్ధించుకోవడం సిగ్గుచేటు అన్నారు. టిఆర్ఎస్ చేసిన ఏడు లక్షల కోట్ల రూపాయల అప్పును తెలంగాణ ప్రజలు చెమటోడ్చి తీర్చాల్సిందే కదా అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో విడుదల చేసిన శ్వేత పత్రంలో పేర్కొన్న అప్పులు వాస్తవమా? కాదా? రాష్ట్ర ప్రజలకు వాస్తవాలు తెలియజేయాల్సిన బాధ్యత మా పైన ఉందన్నారు. తలసరి ఆదాయం పెంచామని గొప్పలు చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. టిఆర్ఎస్ 10 సంవత్సరాల కాలంలో పేదవాళ్లు మరింత పేదవాళ్లుగా, ధనవంతులు సంపన్నులుగా మారారని అన్నారు. రాష్ట్ర రాజధాని హైదరాబాదులో ఒక సంపన్నుడికి రెండు లక్షల చదరపు అడుగుల స్థలంలో ఇల్లు నిర్మించుకుంటే.., గ్రామీణ ప్రాంతంలో ఉన్న ఒక పేదవాడు 40 చదరపు గజాలలో ఇల్లును నిర్మించుకున్నాడని వీరిద్దరి తలసరి ఆదాయం ఒకే విధంగా పెంచామని చెప్పడం బిఆర్ఎస్ చెప్పడం సమంజసం కాదన్నారు. పది సంవత్సరాల కాలంలో అప్పులు చేసిన బిఆర్ఎస్ ఆస్తులను సృష్టిస్తే మరి కండ్లకు కనిపించాలి కదా! రాష్ట్రంలో ఒక కొత్త ఇరిగేషన్ ప్రాజెక్టును పూర్తి చేశారా? కొత్తగా సర్వీసు సెక్టార్ ఏర్పాటు చేశారా,? కొత్తగా పరిశ్రమలు తీసుకొచ్చారా,? కోల్డ్ ఇండస్ట్రియల్ ఏమైనా నెలకొల్పారా? కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలు ఏమైనా తెచ్చారా? రాష్ట్ర పునర్విభజన చట్టం ప్రకారం తెలంగాణకు రావలసిన హామీలను 10 సంవత్సరాలుగా తీసుకురావడంలో ఘోరంగా వైఫల్యం చెందిన బిఆర్ఎస్ అప్పులు చేసి ఆస్తులు సృష్టించామని గొప్పగా సమర్ధించుకోవడం సిగ్గుచేటు అని విమర్శించారు. 1956 నుంచి 2013 సంవత్సరం వరకు తెలంగాణకు కేటాయించిన ఐదు లక్షల కోట్ల బడ్జెట్లో గత ప్రభుత్వాలు నాగార్జునసాగర్, జూరాల, శ్రీపాద ఎల్లంపల్లి, ఎస్సారెస్పీ, దేవాదుల, కడెం, కోయిల సాగర్ ప్రాజెక్టులను నిర్మించాయని, నాగార్జునసాగర్ లెఫ్ట్, రైట్ కెనాల్ ద్వారా లక్షల ఎకరాలకు నీళ్లు పారిస్తున్నారని వివరించారు. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలు బిహెచ్ఎల్, ఈసీఐఎల్, బీడీఎల్ లాంటి పరిశ్రమలు నెలకొల్పడానికి కావాల్సిన భూమి, కరెంటు, నీళ్లు తదితర సౌకర్యాలు కల్పించి ఇక్కడ ఏర్పాటుకు దోహదపడ్డాయన్నారు. మీరు ఏమి అభివృద్ధి చేశారని ఏడు లక్షల కోట్లు రూపాయలు అప్పు చేశారని నిలదీశారు. ఎన్నికల ప్రచార సమయంలో రాహుల్ గాంధీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక టిఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిన అవినీతి కక్కిస్తామని చెప్పినట్లుగా జ్యూడిషల్ విచారణకు ఈ ప్రభుత్వం ఆదేశించిందన్నారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను అతలాకుతలం చేసి ప్రజలకు చెందాల్సిన సంపదను దోపిడీ చేసిన గత పాలకుల అవినీతిపై విచారణ మొదలైందని, లెక్కలు కట్టి వారి నుంచి దోపిడీ చేసిన సొమ్మును కచ్చితంగా కక్కిస్తామని వెల్లడించారు.

**విభజన హామీలు, బకాయిల విడుదలపై మోడీతో భేటీ..**

రాష్ట్ర పునర్విభజన చట్టం ద్వారా తెలంగాణకు రావలసిన హామీలు, కేంద్ర ప్రభుత్వం నుంచి రాష్ట్రానికి రావలసిన బకాయిల గురించి ప్రధాని మోడిని కలుస్తున్నామని చెప్పారు. దశాబ్ద కాలం పాటు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ రాష్ట్ర విభజన చట్టం ప్రకారం తెలంగాణకు రావలసిన బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ, రైల్వే కోచింగ్, సాగునీటి ప్రాజెక్టుకు జాతీయ హోదా తీసుకురావడంలో వైఫల్యం చెందిందని విమర్శించారు. తెలంగాణలో ఏర్పడిన ఇందిరమ్మ రాజ్యంలోని ఈ ప్రభుత్వం రాష్ట్ర ప్రయోజనాల కోసం, రాష్ట్ర ఆర్థిక పురోగతిపై ప్రధాని మోడీ తో పాటు కేంద్ర ప్రభుత్వ పెద్దలను మర్యాదపూర్వకంగా కలిసి నిధులను రాబట్టే ప్రయత్నం లో భాగంగా ఢిల్లీకి వెళుతున్నట్లు చెప్పారు. రాష్ట్ర పునర్విభజన చట్టంలో సాగునీటి ప్రాజెక్టుకు జాతీయ హోదా కల్పిస్తామని హామీ ఇచ్చినందున పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టుకు జాతీయ హోదా కల్పించాలని కేంద్ర ప్రభుత్వ పెద్దలకు విజ్ఞప్తి చేయనున్నట్లు చెప్పారు. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టుకు జాతీయ హోదా కల్పించినట్లయితే కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు వచ్చి ప్రాజెక్టు త్వరగా పూర్తి కావడంతో పాటు రాష్ట్రం నుంచి ఆ ప్రాజెక్టుకు ఖర్చు పెట్టే నిధులను ఇతర అభివృద్ధి కార్యక్రమాల కోసం వెచ్చించుకునే వెసులుబాటు దొరుకుతుందన్నారు.

# భాగం సేవా ఫౌండేషన్ వితరణ

(మొదటిపేజీ తరువాయి..)

చాటుకుంటున్న భాగం ఫౌండేషన్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు కొనసాగుతూనే ఉన్నాయి. పలువురికి ఆదర్శం గా నిలుస్తూ భాగం సేవా ఫౌండేషన్ ద్వారా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఎన్ఆర్ఐ భాగం రాకేష్ క్రిస్మస్ పర్వది నాన్ని పురస్కరించుకొని మండల పరిధిలోని గోవిందాపురం ఏ గ్రామంలోని ఆర్ సి ఎం చర్చి నిర్వాహకులకు రూ 15000ల విలువగల యాంప్లిఫయర్ సౌండ్ సిస్టం ను విత రణగా అందజేశారు. ఈ సందర్భంగా భాగం సేవ ఫౌండే షన్ సభ్యులు భాగం రాధాకృష్ణ మాట్లాడుతూ సేవ ఫౌండేషన్ తరపున మరిన్ని సేవా కార్యక్రమాలు తల పెడతామన్నారు. ఇప్పటివరకు ఈ ఫౌండేషన్ ఆధ్వ ర్యంలో మండలంలో మూడు గ్రామ పంచాయతీలలో వీధిలైట్లను వితరణగా అంద జేశారు. కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లో వెనకడుగు వేయకుండా తమ సేవలను కొనసాగించారు. తమ సేవ ఫౌండేషన్ ద్వారా క్రీడారంగాన్ని కూడా ప్రోత్సహిస్తున్నారు. సేవలు కొనసాగించడం హర్షణీయమని పలువురు అభినందనలు తెలుపుతున్నారు. ఈ కార్యక్ర మంలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు భాగం పాపారావు మండల నాయకులు భాగం నాగేశ్వరరావు, కావూరి వెంకటరావు, గుండ పనేని రాజేంద్ర బాబు, ఎస్కే రంజాన్ వలి, గండమాల రాయప్ప, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

**భాగం రాకేష్‌కు పలువురి అభినందనలు..**

బోనకల్ మండలంలో వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఎదుటివారికి సాయం అందిస్తూ అండగా నిలుస్తున్న ఎన్ఆర్ఐ భాగం రాకేష్ సేవలకు మండలంలోని పలువురు ప్రముఖులు తమ అభినందనలు తెలియజేశారు. కుల మతాలకు అతీతంగా రాకేష్ చేస్తున్న సహాయానికి పలువురు తమ హర్ష వెలిబుచ్చారు. రాబోవు రోజుల్లోనూ రాకేష్ మరిన్ని సేవలు అందించాలని నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని రాకేష్ కుటుంబాన్ని దీవించారు.



# ఆదివాసీల మనోభావాలు దెబ్బతీస్తే సహించేది లేదు

- ఏవీఎస్పీ ఏఎస్ సంఘాల హెచ్చరిక

**కెరటం న్యూస్ డిసెంబర్ 26 దుమ్ముగూడెం:**



చర్ల మండల తాసిల్దార్ చర్యలు ఆదివాసీల మనోభావాలు దెబ్బ తినే విధంగా ఉన్నాయని అతని విధానం ఇలాగే కొనసాగితే సహించేది లేదని ఆదివాసీ సంక్షేమ పరిషత్ ఆదివాసి విద్యార్థి సంక్షేమ పరిషత్ సంఘాలు హెచ్చరిం చాయి చర్లలో మంగళవారం ఏవీఎస్ పిఎస్పీల సమావేశం జరిగింది ఈ సమావేశంలో ఆదివాసీ సంక్షేమ పరిషత్ జిల్లా డివిజన్ నాయకులు మాట్లాడుతూ ఆదివాసులు కు దక్కాలసిన సర్వే నెం 117 ప్రభుత్వ భూమి కొంతమంది గిరిజనేతలు ఆక్రమించుకుంటుంటే చర్ల తహసిల్దార్ చూచి చూడనట్టు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. చర్ల మండలం ఎం పి డి వో కార్యాలయం ఎదురుగా సర్వేనెంబర్ 117 గల ప్రభుత్వ భూమి ట్రైబల్ కమ్యూనిటీ హాల్ నిర్మాణం కొరకు ఆదివాసి సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో అడిగితే స్థలం ఇవ్వని తాసిల్దార్ కొంతమంది రాజకీయ పార్టీలకు తొత్తుగా కొమ్ముగాసి 1/70 చట్టానికి విరుద్ధంగా రెవెన్యూ అధికారాన్ని ఉపయోగించి గిరిజనేతరులకు ఏ విధంగా ఏజెన్సీ భూములు కేటాయిస్తారని మండిపడ్డారు ఏజెన్సీ చట్టాలను తుంగలో తొక్కి అక్రమంగా ఏజెన్సీ ప్రాంతాలకు వలస వచ్చిన అర్హత లేని గిరిజరులకు దోచి పెట్టాలని చూస్తే ఊరుకునేది లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు గత ఈ ప్రభుత్వ భూములను గిరిజన ఇతరులు ఆక్రమించిన వ్యవహారంపై చర్ల ఎమ్మార్వో గారు. సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు తక్షణమే 117 సర్వేగల ప్రభుత్వ భూమిలో అక్రమంగా వేసిన గుడిసెలను తొలగించాలని లేని పక్షాన ఆదివాసి సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో అధిక సంఖ్యలో ఆదివాసిలతో 117లో భూమి పై గుడిసెలు వెయ్యించి ఉద్యమాన్ని చేపడతామని హెచ్చరించారు చర్ల మండలంలో ఎక్కడెక్కడ ప్రభుత్వ భూములు గిరిజనేతర్ల కబ్జాలో గురై ఉన్నాయో వాటిని మీద కూడ పోరాటం చెయ్యి స్తాం అని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు తెల్లం నరసింహ రావు దొర భద్రాచలం డివిజన్ అధ్యక్షుడు సోంది మల్లు దొర డివిజన్ కన్వీనర్ రేసు ఆదినారాయణమూర్తి భూరం రమేష్ చర్ల మండల అధ్యక్షులు ఖ్మెడం విజయరామ్ ఉబ్బ చంటి రాజు కాక విగ్నేష్ తదితరులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం శ్రేణులు సమస్యల పరిష్కారానికై కృషి చేయాలి

**కెరటం న్యూస్ డిసెంబర్ 26 దుమ్ముగూడెం:**



రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 28 నుంచి ప్రజాపాలన పేరున ప్రజల వద్దకు వస్తున్నందున,వివిధ సమస్యలపై,ప్రజలు, తెలుగు దేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు విరివిగా పాల్గొని సమస్యలపరిష్కారానికీ కృషిచేయాలని తెలుగు దేశం పార్టీ మండల అధ్యక్షులు కొమరం దామోదర రావు పిలుపునిచ్చారు.గత తెలుగు దేశం పార్టీ అధికారంలో ఉన్నపుడు ,,ప్రజల వద్దకు పాలన,,పచ్చదనం,పరిశుభ్రత.. జన్మభూమి లాంటి ప్రజారంజక కార్యక్రమాలు చేపట్టి అనేక వినూత్న కార్యక్రమాలు ప్రజలకు అందించారని,, గత15సంవత్సరాల తరువాత, ప్రజల్లోకి ప్రభుత్వం, వస్తున్నందున వినియోగించుకోవాలని కోరుతూ,, మల్టీపర్పస్ రేషన్ కార్డులు, చౌకదుకాణాల్లో, నిత్యావసర వస్తువులు ఏర్పాటుకు, ధరణీ ఫోర్ట్ ఇబ్బందులు,, పోడు భూముల సమస్యలు,, ప్రభుత్వ ఆసుపత్రిలో సౌకర్యాలు,మండల సెంటర్ లోని, ఆసుపత్రిని 50పడకలుగా పెంచాలని, రైతుబంధు, దళితబంధు,, గిరిజన,దళిత, మైనారిటీ,బి.సి.హాస్టల్ సౌకర్యాలు,,స్కాలర్ షిప్ పెంపు,, సీతమ్మ సాగర్ ప్రాజెక్టు భూములు కోల్పోయిన రైతాంగం సమస్యలు,,అన్ని సమస్యలపై దరఖాస్తులు,చేసుకో వారిని కోరారు.

# ఆర్టీసీ డ్రైవర్ వీర లింగయ్య యాదవ్‌కు ఎస్‌డబ్ల్యూఎఫ్ ఘన సన్మానం

- కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటుతో కాలినడకన శ్రీశైలం వెళ్లిన ఆర్టీసీ డ్రైవర్ వీర లింగయ్య
- రేవంత్ రెడ్డి, పొంగులేటి, తుమ్మలల వీరాభిమాని వీర లింగయ్య

ఖమ్మం టౌన్, కెరటం న్యూస్



తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో నూతన ప్రభుత్వం ఏర్పాటు కావాలని,రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి కావాలని, కాలినడకతో శ్రీశైలం భ్రమరాంబా సమేత మల్లికార్జున స్వామిని దర్శించుకుని తన మొక్కులు తీర్చుకుంటానని మొక్కుకున్న ఆర్టీసీ డ్రైవర్ శ్రీ కాలసాని వీర లింగయ్య యాదవ్ తన కోరిక నెరవేరడంతో శ్రీశైలం మల్లికార్జున స్వామి దర్శనానికి కాలినడకన విజయవంతంగా వెళ్లి మొక్కు తీర్చుకున్న ఆర్టీసీ ఖమ్మం డిపో డ్రైవర్ శ్రీ కాలసాని వీర లింగయ్య యాదవ్ ను ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్(సిఐటియు అనుబంధం) డిపో,రీజియన్ కమిటీల ఆధ్వర్యంలో పూలదండలు శాలువాలతో ఘనంగా సన్మానించారు. సోమవారం సాయంత్రం ఖమ్మంలోని సిహెచ్ వి రామయ్య స్మారక భవనంలో గుండు మాధవరావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రీజినల్ డిపో కమిటీల నాయకులు,కార్యకర్తలు వీర లింగయ్య యాదవ్ ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రీజినల్ ప్రచార కార్యదర్శి తోకల బాబు ప్రసంగిస్తూ, ఆర్టీసీ కార్మికులందరి ఆకాంక్షలు ప్రతిబింబించేలా వీర లింగయ్య యాదవ్ నూతన ప్రభుత్వం ఏర్పడాలని, ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కారం కావాలని మొక్కుకోవడం,అలాగే తన మొక్కును కూడా చాలా ధృడనిచ్చయంతో విజయవంతంగా పూర్తి చేసుకోవడం అభినందనీయం అన్నారు. వీర లింగయ్య యాదవ్ కోరుకున్న మొక్కు ఆర్టీసి కార్మికుల అందరి అభిప్రాయమని. కావున నూతన ప్రభుత్వం ఆర్టీసీ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని,ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

సన్మాన గ్రహీత వీర లింగయ్య యాదవ్ ప్రసంగిస్తూ,ఆర్టీసీ కార్మికుడిగా నూతన ప్రభుత్వం ఏర్పాటుతో ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కరించబడాలని మొక్కు తీర్చుకున్న నన్ను అభినందించిన ఆర్టీసీ ఎస్డబ్ల్యుఎఫ్ నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. ఆర్టీసీలో 2014 కు పూర్వం ఉన్న పని పరిస్థితులు ఉండాలని తాను ఆకాంక్షిస్తున్నానని,ఈ రాష్ట్రంలో ప్రభుత్వం మారి రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయితేనే ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కారం అవుతాయని బలంగా భావించానన్నారు. అదేవిధంగా ఆర్టీసీ కార్మికుల సమ్మె సందర్భంలో రేవంత్ రెడ్డి సమ్మె చేస్తున్న ఆర్టీసీ ఉద్యోగులకు బాసటగా నిలిచారని మరీ ముఖ్యంగా ఛలో ట్యాంకుబండ్ సన్నివేశంలో రేవంత్ రెడ్డి గారి సాహసం తనకు గుర్తుండిపోయేలా చేసిందన్నారు. నూతన ప్రభుత్వ ఏర్పాటుతో ఆర్టీసీ కార్మికులకు మంచి రోజులు రానున్నాయని,తన ఆకాంక్షను తెలియజేస్తూ తను మొక్కుకున్న మొక్కుని తీర్చుకున్నారని తెలిపారు. కార్యక్రమ అధ్యక్షులు ఖమ్మం డిపో కార్యదర్శి గుండు మాధవరావు ప్రసంగిస్తూ, ఖమ్మం అర్బన్ మండలం వి వెంకటయ్య పాలెం గ్రామానికి చెందిన కాలసాని వీర లింగయ్య యాదవ్ పట్టుదలతో తన మొక్కును తీర్చుకోవడం అభినందనీయమన్నారు. ఒక సాధారణ ఆర్టీసీ కార్మికుడు ప్రభుత్వ మార్పు జరగాలి,ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కారం కావాలని కోరుకోవడం అంటే అది ఆర్టీసీ కార్మికులందరి అభిప్రాయంగా పరిగణించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. శ్రీ వీర లింగయ్య యాదవ్ ఏదైతే తాను ఆకాంక్షను వ్యక్తం చేస్తూ శ్రీశైలం మల్లికార్జున స్వామి కి మొక్కుకున్నారో, నూతన ప్రభుత్వం ఏర్పాటుతో తన మొక్కును కూడా కాలినడకన శ్రీశైలం వెళ్లితీర్చు కోవడం అభినందనీయం మరియు స్ఫూర్తిదాయక మన్నారు. వీర లింగయ్య యాదవ్ ముక్కు తీర్చుకో వడానికి సహకరించిన కుటుంబ సభ్యులైన భార్య నాగమణి,కుమారుడు అన్వేష్ కుమార్ లకు కూడా అభినందనలు తెలిపారు. అత్యంత దీక్షతో తన మొక్కు తీర్చుకున్న వీర లింగయ్య యాదవ్ ఆకాంక్షలకు అనుగుణంగా తెలంగాణలో రేవంత్ రెడ్డి గారి ఆధ్వర్యంలో ఏర్పడ్డ ప్రభుత్వం ఆర్టీసీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఆర్టీసీ కార్మికులకు అండగా ఉండాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ నాయకులు పగిళ్లపల్లి నరసింహారావు,గుగ్గిళ్ళ రోశయ్య,మిర్యాల వెంకటేశ్వర్లు,నెల్లూరి భాస్కర్,బుగ్గవీటి లింగమూర్తి, డి.కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# చరిత్రగతిని మార్చే శక్తి ఎర్రజెండాకే ఉంది

- జమ్ముల జితేందర్ రెడ్డి
- అజయ్ భవనంలో ఘనంగా సిపిఐ 99వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు

మధిర, కెరటం న్యూస్ ప్రతినిధి

దేశంలో ఎన్ని రంగుల జెండాలున్నా పేదల పక్షాన పోరాడేది ఎర్రజెండా మాత్రమేనని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జిమ్ముల జితేందర్ రెడ్డి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యురాలు మందడపు రాణి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బెజవాడ రవిబాబు స్పష్టం చేశారు. మడుపల్లిలో భారత కమ్యూనిస్టు పార్టీ 99వ వ్యవస్థాపక దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా మడుపల్లి బీసీ కాలనీలో మందడపు రాణి జెండా ఆవిష్కరించారు. అక్కడి నుంచి కవాతు ప్రారంభమై వ్యవసాయ కార్మిక సంఘం స్థూపం వద్దకు చేరుకోగా అక్కడ జితేందర్ రెడ్డి జెండా ఆవిష్కరించారు. అలాగే మడుపల్లి సిపిఐ కార్యాలయం వద్ద సిపిఐ చింతకాని మండల కార్యదర్శి మల్లికార్జున్ జెండా ఆవిష్కరించిన అనంతరం 99 వ వ్యవస్థాపక దినోత్సవ కేక్ కట్ చేసిన అనంతరం చిలివేరు శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సదస్సులో జితేందర్ రెడ్డి, రాణి, రవిబాబు మాట్లాడారు. దేశంలో దోపిడీ లేని సమాజ నిర్మాణమే సిపిఐ లక్ష్యమన్నారు. సబ్బండ వర్గాలకు సిపిఐ జెండా దిక్సూచి అని, సుధీర్ఘపోరాట చరిత్రలో ప్రజలకు, కార్మికులకు, కర్షకులకు ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడే తత్వాన్ని నేర్పింది కమ్యూనిస్టు పార్టీ జెండానేనని మనిషిని మనిషి దోపిడి చేయని సమసమాజ నిర్మాణంకోసం ఆవిర్భవించిన సిపిఐ నాటి నుంచి నేటివరకు ప్రజలను చైతన్యవంతులుగా తీర్చిదిద్దుదూ ప్రశ్నించే తత్వాన్ని నేర్పిందన్నారు. ఈ సదస్సులో సిపిఐ మండల కార్యదర్శి ఊట్ల కొండలరావు, చింతకాని మండల కార్యదర్శి మల్లికార్జున్, ఏఐటీయూసీ డివిజన్ కార్యదర్శి చెరుకూరి వెంకటేశ్వరరావు, తెలంగాణ రైతు సంఘం మండల అధ్యక్షులు పంగ శేషగిరిరావు, తదితరులు ప్రసంగించారు. కార్యక్రమంలో అన్నవరపు సత్యనారాయణ,జిల్లా బ్రహ్మం, ఎస్ కే కొండ, బుల్లిరావు, అప్పారావు, కామేశ్వరరావు, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## సోషల్ వెల్ఫేర్ విద్యార్థి సాయి కుమార్ మృతిపై సమగ్ర విచారణ జరిపించాలి

- నిందితులను కఠినంగా శిక్షించాలి
- ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ డిమాండ్

హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్

డిసెంబర్ 23న రాయినిగూడెం వద్ద విద్యార్థి అన్నిమల్ల సాయికుమార్ రైలు పట్టాల పై శవమైన కనిపించిన ఘటనపై పూర్తి స్థాయిలో సమగ్రమైన విచారణ జరిపించాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేస్తోంది. నల్లగొండ జిల్లా కేంద్రంలో గల ఎస్సీ బాలుర (బి) హాస్టల్ లో గత సంవత్సరం నుండి ఉంటూ కోమటిరెడ్డి ప్రతీక్ రెడ్డి ప్రభుత్వ ఒకేషనల్ కాలేజీలో ఇంటర్ రెండవ సంవత్సరం చదువుతున్న అనిమల్ల సాయికుమార్ అనే విద్యార్థి రాయినిగుడెం దగ్గర రైలు పట్టాల పై (23.12.2023)శవమై కనిపించాడన్నారు. నల్లగొండ రైల్వే పోలీసులు కేసు నమోదు చేసి పోస్ట్మార్టం చేయించి శవాన్ని కుటుంబ సభ్యులకు మాత్రమే అప్పగించడం జరిగిందన్నారు.ఎవరో ఫోన్ చేస్తే రాత్రిపూట హాస్టల్ నుండి వెళ్లినట్లు తెలుస్తున్నదన్నారు. కనీసం హాస్టల్ దగ్గర వాచ్ మెన్, కూడా లేడని తెలుస్తుందన్నారు. అధేవిధంగా అతని చెస్ట్ పై '%వా%' అనే అక్షరం రాసి ఉందని ప్రేమ వ్యవహారంలో ఎవరైనా చంపి ఉంటారా అనే అనుమానాలుకుటుంబ సభ్యులకు తలెత్తున్నాయన్నారు. రాత్రి విద్యార్థి అక్కడ నుండి ఏలా వెళ్లాడు.? ఎవరైనా తీసుకెళ్లారా.! శవమై తేలడానికి గల కారణాలు ఏమిటో అతని తోటి స్నేహితులను, ఫోన్ కాల్ డేటాను సమగ్రంగా విచారణ చేసి బాధ్యుల పై చట్టపరమైన చర్యలు తీసుకొవాలాని కోరారు.



## డా.ఎంఎఫ్ గోపీనాథ్‌పై తప్పుడు కేసులు ఎత్తివేయాలి

ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

భారతదేశ తొలి దళిత కార్డియాలజిస్ట్ డాక్టర్ ఎం.ఎఫ్ గోపీనాథ్ పై ఉపా కేసు మరియు దేశద్రోహం కేసు వెంటనే ఎత్తివేయాలని బిఆర్ అంబేద్కర్ ప్రజా సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు లింగాల రవికుమార్ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు ఖమ్మంలోని డాక్టర్ గోపీనాథ్ నివాసంలో కలిసిన లింగాల రవికుమార్ గత రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం కలిసి అన్యాయంగా కుట్ర పన్ని డాక్టర్ గోపీనాథ్ ను కేసులో ఇరికించడం దుర్మార్గమని లింగాల రవికుమార్ అన్నారు అంబేద్కర్ ప్రజా సంక్షేమ సంఘం జిల్లా నాయకులు ఎర్ర గంగాధర్ కొప్పుల రామారావు కరాటే వేణు సంఘీభావం తెలియజేశారు.

## కొల్లి శాంతమ్మ భౌతికకాయానికి నివాళలర్పించిన మల్లు నందిని

చింతకాని, కెరటం న్యూస్ ప్రతినిధి

మండల పరిధిలోని రాఘవపురం గ్రామానికి చెందిన కొల్లి శాంతమ్మ మరణించిన విషయం తెలిసి వారి భౌతికకాయానికి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసిన మల్లు నందిని పువ్వాళ దుర్గాప్రసాద్ ఈ సందర్భంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరావు, వడ్డే నారాయణరావు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు, ఎంపీపీ కోపూరి పూర్ణయ్య, జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ మడిపల్లి భాస్కరరావు, జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు కన్నెబోయిన గోపి, కాంగ్రెస్ పార్టీ మండల అధికార ప్రతినిధి కూరపాటి కిషోర్, కిసాన్ సెల్ అధ్యక్షులుకొప్పులగోవిందరావు,అయినాల నాగేశ్వరరావు, ఆవుల నాగేశ్వరావు, కిలారు మనోహర్, పెంట్యాల అప్పారావు, తూము కోటేశ్వరావు, ఎస్కే అబ్దుల్ మసీదు, పాషా తదితరులు నివాళులు అర్పించారు.

## కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట కఠినం..
# మనసు వెన్నపూస

- మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట కఠినం.. మనసు వెన్నపూస.. మంచి పని మంతుడని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. మంగళవారం ఖమ్మం జిల్లా కేంద్రంలోని సీపీఐఎంఎల్ ప్రజా కార్యాలయానికి వెళ్లి నేతలతో మంత్రి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన కృతజ్ఞత సభలో మాట్లాడారు. ఆర్ అండ్ బీ ఆయన వద్ద ఉంది.. కాబట్టి మా జిల్లా రహదారులను అభివృద్ధికి సహకరించాలన్నారు. కొత్త గూడెం నుంచి వెలిగొండ రోడ్ కూడా మీరే పూర్ధి చేయాలన్నారు. ఖమ్మంలో ఒకప్పుడు సెంటిమీటర్ నేషనల్ హైవే ఉండేది కాదన్నారు. ఇరిగేషన్ పనులు కూడా అందరం కలిసి పూర్తి చేసుకోవాలన్నారు. పాలనలో అవలక్షణాలు వచ్చాయన్నారు. సంక్షేమం, అభివృద్ధి గత కొంత కాలంగా ఆగిపోయిందన్నారు. మళ్లీ అభివృద్ధి పనులు చేసుకుందామని పిలుపునిచ్చారు. గిరిజనుల ఆత్మగౌరవాన్ని కాపాడుతూ పరిపాలన సాగిస్తుందని తుమ్మల అన్నారు. గత ప్రభుత్వంలో మంత్రిగా ఉన్నప్పుడు మెజారిటీ గిరిజనులు మౌలిక వసతుల కల్పనకు సహకరించారని గుర్తు చేశారు. ఇప్పుడు మీ అందరి సహకారంతో కాంగ్రెస్ పార్టీలో అవకాశం వచ్చిందని, గిరిజనుల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. గత పాలకులు అవలంభించిన ప్రతిపక్ష విధానానికి స్వస్తి పలికి ఎన్నికల్లో ప్రజాస్వామ్య వ్యవస్థను కాపాడేందుకు నా గెలుపునకు కృషి చేసిన సంగతి ఎప్పటికీ మరువలేనని అన్నారు. పేద, బడుగు బలహీన వర్గాల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన సాగుతుందని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో ప్రజాపంథా నాయకులు పోటు రంగారావు, మాజీ శాసనసభ్యులు గుమ్మడి నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.



## 'చెరుకు'తో బయో ఫెస్టిసైడ్స్ తయారీ..

- త్వరలోనే విధి విధానాలను ప్రకటించనున్న వ్యవసాయ శాఖ
- తుమ్మల యుగంధర్ స్పష్టీకరణ

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

మంగళవారం ఉదయం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు తుమ్మల యుగంధర్ ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలంలోని రాజేశ్వరపురం మధుకాన్ షుగర్ ఫ్యాక్టరీనీ సందర్శించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా అధిక విస్తీర్ణంలో సాగు చేస్తున్న పంటల్లో చెరుకు సాగు ప్రముఖమైనదనీ, మన రాష్ట్రంలో సుమారు చెఱకు పంటను 50 వేల హెక్టార్ల విస్తీర్ణంలో సాగు చేస్తూ, 37 లక్షల టన్నుల చెఱకును రైతులు ఉత్పత్తి చేస్తున్నారని అన్నారు. గత ప్రభుత్వం లోపభూయిష్ట మైన విధానాల వలన చెరుకు రైతులకు బారీ నష్టం వాటిల్లిందని, సరైన దిగుబడి లేకపోవడం, ట్రాన్స్ పోర్ట్ చార్జీలు పెరగడం, పండించిన పంటకు సరైన గిట్టుబాటు ధరలు లేకపోవటంతో చెరుకు రైతులు భారీగా నష్టపోయారని,ఇపుడు రాష్ట్రంలో వున్నది రైతుల ప్రభుత్వమని,ఏ ఒక్క రైతు కూడా నష్టపోయే పరిస్థితి ఉండదని అన్నారు. రాబోయే కాలంలో చెరుకు పంట ద్వారా పంచదార, బెల్లం ఉత్పత్తితో పాటుగా బయో ఫెస్టిసైడ్స్ తయారీ విధానంపై చర్చలు జరుగుతున్నాయని, త్వరలోనే దానిపై విధి విధానాలను వ్యవసాయ శాఖ ప్రకటిస్తుందని తెలిపారు.

# కమ్యూనిస్టులతోనే పేదలకు న్యాయం



- దేశంలో కమ్యూనిస్టుల పురోగమనం తప్పదు..
- అరుణ పతాకాన్ని ఆవిష్కరించిన పువ్వాడ
- ఘనంగా సి.పి.ఐ 99వ ఆవిర్భావ దినోత్సవం..

ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

దేశంలో కమ్యూనిస్టుల అవసరం పెరుగుతుందని, కులం, మతం, రాజకీయ అంశాలుగా మారగా డబ్బు ప్రభావితం చేస్తున్నదని ఇటువంటి దశ నుంచి మార్పు రాకతప్పదని ఆ క్రమంలో కమ్యూనిస్టులు పురోగమిస్తారని సి.పి.ఐ జాతీయ సమితిసభ్యులు బాగం హేమంతరావు తెలిపారు. స్వాతంత్ర్యానికి ముందు, స్వాతంత్ర్యం వచ్చిన తరువాత కమ్యూనిస్టుపార్టీ చేసిన పోరాటాలు, సాధించిన హక్కులు అజరామరమన్నారు. భారత కమ్యూనిస్టుపార్టీ (సి.పి.ఐ)99వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం పార్టీకార్యాలయం గిరి ప్రసాద్ భవనంలో ఆరుణ పతాకాన్ని సి.పి.ఐ సీనియర్ నాయకులు పువ్వాడ నాగేశ్వరరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో హేమంతరావు మాట్లాడుతూ భారతదేశ వ్యాపితంగా అనేక విరోచితపోరాటాలు కమ్యూనిస్టు పార్టీ నిర్వహించిందని అందులో సాయుధ తెలంగాణ పోరాట మొకటన్నారు. కేరళ, కర్ణాటక, బెంగాల్‌తో పాటు అనేక చారిత్రక పోరాటాలకు కమ్యూనిస్టుపార్టీ నాయకత్వం వహించిందన్నారు. చట్టసభల ద్వారా అనేక హక్కులను సాధించిందని రైతుల, వ్యవసాయ కార్మికుల సంబంధించిన అనేక సాధించిందని ఇప్పుడు రాజ్యాంగ బద్దంగా ప్రజలు అనుభవిస్తున్న అనేక హక్కుల వెనుక కమ్యూనిస్టుపార్టీ పోరాటం వుందన్నారు. అటవీ హక్కుల చట్టం జాతీయ ఉపాధి హామీ పథకం సహా కమ్యూనిస్టుపార్టీ పోరాట ఫలితమేనన్నారు. ప్రపంచ ప్రజలు భారతదేశానికి సంబంధించిన ఏ రాజ్యాంగా విలువలను గుర్తించి గౌరవిస్తారోఆ రాజ్యంగానికి బీజేపీ తూట్లు పొడుస్తుందన్నారు. రాజ్యాంగాన్ని సవరించడం ద్వారా ప్రజల హక్కులను హరించాలని, ప్రశ్నించే తత్వాని చంపేయాలని చూస్తున్నదని హేమంతరావు ఆరోపించారు. పార్లమెంట్ లోపల ప్రశ్నించే ఎం. పిలను బహ్కరిస్తున్నారని పార్లమెంట్ వెలుపల ప్రశ్నించే వారిని జైళ్ళకు పంపుతున్నారన్నారు. బీజేపీ రాజ్యాంగానికి తూట్లు పొడుస్తున్నదని ఆప్రకటిత ఎమర్జెన్సీ కొనసాగిస్తూ మోడీ నియంతాల వ్యవహరిస్తున్నారన్నారు. నిరంతరం ప్రజా పక్షాన నిలుబడి ప్రజల సమస్యల పరిష్కారంకోసం పోరాడుతున్న పార్టీ కమ్యూనిస్టుపార్టీ అని, రానున్నకాలంలో ప్రజల దన్నుతో మరింతగా పురోగమించక తప్పదని హేమంతరావు స్పష్టంచేశారు. ఈ కార్యకర్యక్రమంలోసిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, రాష్ట్ర సమితిసభ్యులు జమ్ముల జితేందర్రెడ్డి, ఎస్. కె. జానిమియా, సిద్దినేని కర్ణకుమార్, జిల్లా కార్యవర్గసభ్యులు, బి.జి. క్లెమెంట్, మహ్మద్ సలాం, తాటి వెంకటేశ్వరరావు, మేకల శ్రీనివాసరావు, వివిధ ప్రజా సంఘాల బాధ్యులు గాదె లక్ష్మీనారాయణ, నానబాల రామకృష్ణ, ఇటికాల రామకృష్ణ, తాటి నిర్మల, మందా వెంకటేశ్వర్లు, బోడా వీరన్న, బి.శ్రావణ్, ఎస్.కె. జాకీర్, బోజెడ్ల సూర్యం, యానాలి సాంబశివారెడ్డి, పీట్లకృష్ణమూర్తి, జ్వాలనర్సింహారావు, శ్రీనాథరెడ్డి, సామినేని సుధాకర్, ఎస్.కె. చానా, సిద్ది శ్రీనివాసరావు, శేఖర్ డి. సురేష్ తదితరులుపాల్గొన్నారు.



## అఖిల భారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో
# తుమ్మలకు ఘన సన్మానం

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

అఖిల భారత యాదవ మహాసభ జిల్లా గౌరవాధ్యక్షులు, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, కాంగ్రెస్ నాయకులు బమ్మిడి శ్రీనివాస్, అఖిల భారత యాదవ మహాసభ కార్యదర్శి వీర్ల వరప్రసాద్, టిపిసిసి మెంబర్ పుచ్చకాయల వీరభద్రం ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, సహకార శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావుకి, మంత్రి క్యాంపు కార్యాలయంలో అఖిల భారత యాదవ మహాసభ నాయకులు, సభ్యుల సమక్షంలో ఘనంగా సన్మానం జరిగింది. ఈ సందర్భంగా బమ్మిడి శ్రీనివాస్ తన చేతుల మీదుగా తయారుచేసిన తుమ్మల చిత్రకళాఖండమును తుమ్మలకు బహుకరించడం జరిగింది ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ కురుమ యాదవులు మాట ఇస్తే మాట మీద నిలబడతారని, గత ప్రభుత్వ%శీ% ఎన్ని ప్రలోభాలు పెట్టినప్పటికీ ఇటీవల జరిగిన ఎన్నికలలో రాష్ట్రవ్యాప్తంగా యాదవ కురుమలు మూకుమ్మడిగా కాంగ్రెస్ పార్టీకి మద్దతు ను ఇచ్చి గెలిపించారని, వారిని తప్పక కాంగ్రెస్ పార్టీ గుర్తుపెట్టుకుంటుందని , వారి ఆశయాలు కోరికలను కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం తప్పక నెరవేరుస్తుందని హామీ ఇచ్చారు. మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ , ప్రత్యేకంగా బీసీ వర్గాలను ప్రోత్సహించి, ఆదరించే మహా వ్యక్తి తుమ్మల అని ఉమ్మడిఖమ్మం జిల్లా అభివృద్ధి విషయంలో నలుమూలల తుమ్మల మార్క్ కనబడుతుందని, చిన్న పల్లెటూరులో కూడా అభివృద్ధి జరిగిందని పేర్కొన్నారు గొర్రెల పంపిణీ పథకం కొరకు డీడీలు తీసి ఉన్న లబ్ధిదారులకు రెండు లక్షల రూపాయలు నేరుగా వారి అకౌంట్లోకి బదిలి చేయాలని, గొర్రెల మార్కెట్ యార్డు అభివృద్ధి చేయాలని, కార్పొరేషన్ పరిధిలోని విలీన గ్రామాలకు గొర్రెలకు బదులు పాడి గేదెలు ఇప్పించాలని, మల్లి బాబు యాదవ్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో , దుబాకుల శ్రీనివాస్, దుబాకుల వెంకటేశ్వర్లు, కార్పొరేటర్ పల్లె బోయిన చంద్రం, మాజీ కార్పొరేటర్ చేతుల నాగేశ్వరరావు, మూడుముంతల గంగరాజు, పొదిల పెద్ద పాపారావు, సత్తి వెంకన్న,పాపయ్య, పొదిల భిక్షం, పల్లెబోయిన పుల్లారావు, రవి,చింతల ఉపేందర్,నరసింహారావు, రేఖ మురళి, వడ్డేపూడి మల్లికార్జున్, మంద నాగేశ్వరరావు, బాతుల సుధాకర్ చంద్రకాని వెంకన్న ,తదితరులు పాల్గొన్నారు.



# ఏజన్సీని క్షమ్మేసిన పొగ మంచు

## ■ తీవ్ర చలితో వణుకుతున్న జనం





**కెరటం న్యూస్ డిసెంబర్ 26 దుమ్ముగూడెం:** భద్రాచలం ఏజెన్సీలో అడవికి దగ్గరగా ఉన్న గ్రామాలను పొగ మంచు కమ్మేస్తుంది ఇటీవల కొద్ది రోజుల క్రితం తుఫాను ప్రభావంతో వరుసగా నాలుగు రోజులు భారీ స్థాయిలో వర్షాలు కురియడంతో అప్పటివరకు తీవ్రంగా ఎండలు కొడుతూ ఎండాకాలన్నీ పంపిస్తుండగా పగటి ఉష్ణోగ్రతలు కూడా 35 సెంటీగ్రేడ్లు దాటే పరిస్తితి నెలకొంది ఈ దశలో ఈ వర్షాలతో ఒక్కసారిగా వాతావరణం చల్లబడడంతో ఏజెన్సీ ప్రాంతమంతా చలి మొదలయింది ఇటీవల నాలుగు రోజులు నుండి తీవ్రస్థాయిలో పెరిగింది మంగళవారం ఏజెన్సీ గ్రామాలలో మంచు దుప్పటి పరిచిన విధంగా పొగ మంచుతో కమ్ముకుపోయింది దీంతో సాధారణ జనం 8 గంటల దాటిన బయటకు రాని పరిస్థితి నెలకొంది మంగళవారం ఉదయం 10 గంటల దాటుతున్న మంచు పొగ తీవ్రత తగ్గకపోవడంతో ప్రముఖ పుణ్యక్షేత్రమైన పర్ణశాలకు వచ్చే భక్తుల వాహనాలు భద్రాచలం చర్ల వెళ్ళు వాహనాలకి రోడ్డు మార్గం పొగ మంచుతో నిండి కనిపించకపోవడంతో లైట్లు వేసుకొని వాహనాలు నడపగా కొందరు వాహనాలను రోడ్డు పక్కకు నిలిపి వేసుకున్నారు పొగ మంచుతో చలి తీవ్రత కూడా బాగా పెరగడంతో ప్రజలు ఎక్కడికి అక్కడికి చలిమంటలు వేసుకొని చలి కాగేరు సాధారణంగా శీతాకాలంలో తెల్లవారుజాము నుండి ఉదయం ఏడున్నర ఎనిమిది గంటల లోపే పొగ మంచు కమేస్తూ ఉంటుంది కానీ దీనికి భిన్నంగా 10:30 11:00 వరకు పొగ మంచు తీవ్రంగా కమ్మేయడంతో సాధారణ ప్రజలు కొంత ఇబ్బందులకు గురి కావాల్సిన పరిస్థితి ఏర్పడింది మరోపక్క పర్యావరణ ప్రేమికులు మాత్రం ఏజెన్సీలో పొగ మంచు దట్టంగా కమ్మి వేయగా అక్కడక్కడ చూడమచ్చటగా ఉన్న దృశ్యాలను ఆనందంతో కేరింతల కొడుతూ తిలకించారు ఏజెన్సీ ప్రాంత ప్రజలకు ప్రకృతి ఇచ్చిన వరమని దీన్ని మనస్ఫూర్తిగా ఆస్వాదిస్తున్నామని తెలిపారు.

## అదనపు ఆధార్ కేంద్రాలను ఏర్పాటు చేయాలి

**గార్ల, కెరటం న్యూస్:** గార్ల మండలంలో ఉన్న ఇరవై గ్రామ పంచాయతీ లలో ఉన్న ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆధార్ కేంద్రాలను ప్రభుత్వ అధికారులు ఏర్పాటు చేయాలని సిపిఎం మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్ సోమవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ నెల 28 నుండి కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహించనున్న ప్రజాపాలన లో భాగంగా ఎన్నికలలో ఇచ్చిన హమిల మేరకు గ్రామ సభలు ఏర్పాటు చేసి సంక్షేమ పథకాలు అందించడానికి శ్రీకారం చుట్టనున్న నేపథ్యంలో అధార్ కార్డు లు తప్పనిసరిగా ఉండాలని ప్రభుత్వం గైడ్ లైన్స్ ఇచ్చిన తరుణంలో అదనంగా ఆధార్ కేంద్రాలను ఏర్పాటు చేయాలని కోరారు. మండలం లో ఉన్న వివిధ గ్రామాలలో వేలాది మంది ప్రజలకు గతంలో తీసుకున్న ఆధార్ కార్డు లు ఉమ్మడి ఖమ్మం జిల్లా అడ్రసు పేరుతో ఉన్నాయని దీంతో ప్రస్తుతం ఉన్న జిల్లా అడ్రసు లు మార్చుకోవడం, మరికొంత మంది కి ఆధార్ కార్డు లు అప్ డేట్ లు లేకపోవడం తదితర సమస్యల కొరకు ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా అదనంగా ఆధార్ నమోదు కేంద్రాలను ఏర్పాటు చేయాలని ప్రకటనలో డిమాండ్ చేశారు.

## తాళ్లూరి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

**మధిర, కెరటం న్యూస్:** సోమవారం రాత్రి గుర్తుతెలియని వాహనం ఢీ కొని మృతి చెందిన మధిర మున్సిపాలిటీ పరిధిలోని ఇల్లెందులపాడు యస్సీ కాలనీకి చెందిన తెలుగు దేశం క్రియాశీల నాయకులు తాళ్లూరు రామారావు భౌతికకాయాన్ని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం మంగళవారం సందర్శించి జెండా కప్పి నివాళు లర్పించారు. అనంతరం కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన తాళ్లూరి రామారావు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టీడీపీ కార్య నిర్వాహక కార్యదర్శి చేకూరి శేఖర బాబు, ఐ టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్య దర్శి వేమూరి సునీల్ కుమా ర్, జిల్లా టీడీపీ ఉపాధ్యక్షులు మధిర పట్టణ అధ్యక్షులు మల్లాది హనుమంతరావు కార్య ఓదర్శి చెరుకూరి కృష్ణా రావు సీనియర్ టీడీపీ నాయ కులు చావా శివాజీ వాసిరెడ్డి నాగేశ్వరరావు వేల్పుల కొండ తదితరులు పాల్గొన్నారు.



# గార్ల, బయ్యారం మండలాలను ఖమ్మం జిల్లాలో కలపాలి

### ■ తెలంగాణ జన సమితి రాష్ట్ర నాయకులు గిన్నారపు మురళీ తారక రామారావు విజ్ఞప్తి

**గార్ల, కెరటం న్యూస్:** గత ప్రభుత్వం అసంబద్ధంగా నూతన జిల్లాల ఏర్పాటు లో భాగంగా దశాబ్దాల కాలంగా ఖమ్మం జిల్లాతో ఒక విశిష్టమైన అనుబంధంతో ఉండే గార్ల, బయ్యారం మండలాను ఇక్కడి ప్రజల అభిప్రాయా లను సేకరించకుండా నూతన జిల్లాల ఏర్పాటులో మహబూబాబాద్ జిల్లాలో కలిపారాని తెలంగాణ జన సమితి రాష్ట్ర నాయకులు గిన్నారపు మురళి తారక రామారావు కానీ ఆరోజు గార్ల మండల తెలంగాణ జేఏసీ చైర్మన్ గా, మహబూబాబాద్ జిల్లా జేఏసీ కో-చైర్మన్ గా గార్ల బయ్యారం మండలాలలో ఖమ్మం జిల్లాలోని ఉంచాలని నాటి జిల్లా కలెక్టర్ గారి ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి విన్నవించడం కూడా జరిగింది, కానీ గత ప్రభుత్వం గార్ల, బయ్యారం మండలాలను నూతనంగా ఏర్పడిచిన్న మహబూబాబాద్ జిల్లాలో కలిపారు ప్రస్తుతం నియోజకవర్గ పరంగా ఇల్లందులోనూ గార్ల బయ్యారం మండలాలు ఉన్నాయి ఇల్లందు నియోజకవర్గ హెడ్ క్వార్టర్స్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో,జిల్లా పరంగా మహబూబాబాద్ లోనూ ఉన్నాయి కానీ ప్రజలకు మానసికంగా మనసులో ఖమ్మం జిల్లా గా నే ఉండిపోయింది, ప్రస్తుతం రాష్ట్రంలో గౌరవ రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడినందున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నియోజకవర్గమైన కొడంగల్ నియోజకవర్గాలోని కొన్ని మండలాల వికారాబాద్ లో కొన్ని మండలాలు జహీరాబాద్లో కొన్ని మండలాలు మహబూబ్ నగర్ లో ఉండడాన్ని గమనించిన ముఖ్యమంత్రి గారు కొడంగల్ మండలాన్ని, నియోజకవర్గాన్ని మహబూబ్ నగర్ జిల్లాలో ఉండే విధంగా ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించినారు, కనుక గార్ల, బయ్యారం మండలాలను కూడా ఖమ్మం జిల్లాలో ఉంచే విధంగా గౌరవ ముఖ్యమంత్రి గారు చర్య తీసుకోవాలని తెలంగాణ జన సమితి పార్టీ పక్షాన వారికి విజ్ఞప్తి చేస్తున్నారు.



## ఘనంగా సీపీఐ ఆవిర్భావ దినోత్సవం

**మధిర, కెరటం న్యూస్:** మధిరలో సిపిఐ ఆఫీస్ దగ్గర పార్టీ పతాకాన్ని సిపిఐ ఖమ్మం జిల్లా కార్యవర్గ సభ్యులు బెజవాడ రవి, వాసిరెడ్డి వెంకటపతి గారి స్థూపం దగ్గర మండలకార్యదర్శి ఊట్ల కొండలరావులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బెజవాడ రవి మాట్లాడుతూ భారత దేశంలో భారత కమ్యూనిస్ట్ పార్టీ (సిపిఐ) ఆవిర్భవించి 98వ సంవత్సరం పూర్తి చేసుకొని 99వ సంవత్సరం లోకి అడుగుపెడుతుందని ఈ సుదీర్ఘ పోరాటాలలో అనేకవిజయాలు కొన్ని అనుభవాలు నేర్చుకొని పేదలకోసం నిలబడి పోరాడేది ఒక్క ఎర్ర జెండానే అనేవిషయాన్ని నేటితరం గుర్తుంచుకోవాలని రాబోయే రోజులలో ముఖ్యంగా పేద ప్రజలందరూ సిపిఐకి అండగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ శుభ వేళ సిపిఐ అభిమానులకు కార్యకర్తలకు శ్రేయోభిలాషులకు విప్లవాభినందనలు తెలియజేసారు. ఈ కార్యక్రమం లో మధిర మండల కార్యవర్గ సభ్యులు మంగళగిరి రామానుజం, పంగా శేషగిరి,చెరుకూరి వెంకటేశ్వరరావు,మారారెడ్డి, అన్నవరపు సత్యనారాయణ,రంగు నాగకృష్ణ, జల్లా భ్రమ్మం, నాయికర్, ఏఐటీయూసీ మండల కార్యదర్శి రామకృష్ణ విల్సన్ రావు తదితరులు పాల్గొన్నారు.

## భగవద్గీత శ్లోక, క్విజ్ పోటీలలో భరత్ విద్యార్థుల ప్రతిభ

**మధిర, కెరటం న్యూస్:** ఖమ్మం జిల్లా మధిర పట్టణంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవాలయంలో ఆదివారం నిర్వహించిన భగవద్గీత శ్లోక,క్విజ్ పోటీలలో మధిర పట్టణానికి చెందిన భరత్ విద్యా సంస్థల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఆదివారం సాయంత్రం ప్రథమ,తృతీయ ప్రోత్సాహక బహుమతులను సాధించారు. ఈ సందర్భంగా విద్యా సంస్థల అధినేత శీలం విద్యాలత వెంకటరెడ్డి అత్యుత్తమ ప్రతిభ కనబరిచి బహుమతులు సాధించిన శైలేష్, అన్విత,జాహ్నవి,తపస్వి,సంగీత తదితర విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ జింకల కోటేశ్వరరావు,ఉమా,డీన్ రవీందర్ రెడ్డి,స్రవంతి తెలుగు ఉపాధ్యాయులు నాగరాజు,పద్మ,జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం ఆధ్వర్యంలో చీరలు పంపిణీ

**మధిర, కెరటం న్యూస్:** తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం క్రిస్మస్ పర్వదినం సందర్భంగా క్రిస్టియన్ సోదరిమనులకు చీరలు పంపిణీ కార్యక్రమం మధిర మున్సిపాలిటీ పరిధిలో 21వ డివిజన్ లో డివిజన్ అధ్యక్షులు కోట నాగరాజు కౌన్సిలర్ ఎర్రగుంట లక్ష్మి-రమేష్ , ఆధ్వర్యంలో మధిర మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రంగా హనుమంతరావు, రంగా శ్రీనివాసరావు చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాశం రామనాథంగారు, కాంగ్రెస్ నాయకులు నల్లపోతుల నరసింహారావు, కటరపు బ్రహ్మం, జూనపుల్లయ్య ,ఐలపోగు నాగేశ్వరావు ,కమలాకర్, ఉమావెంకట్రావు తదితరులు పాల్గొన్నారు .